


జగన్నాథాన్ని నవ్వుతూ పలకరించింది సావిత్రి.

"ఓహ్! ఏం కమ్మటి వాసన! రాత్రి చలిలో వచ్చినా, బాధ అంతా ఈ కమ్మని వాసనవల్ల మరిపించావు. ప్రతిరోజూ ఇలా చలిలో వచ్చినా పరవాలేదు. కాని ప్రతిదినం ఇలాంటి కమ్మటి వాసనని అందించాలి. ఓహ్... వండర్‌ఫుల్... ఫైన్ గుడ్... సావిత్రి... ఓహ్..." జగన్నాథం తాను రుచి చూస్తున్నట్టుగానే మురిసిపోయాడు.

సావిత్రి నవ్వుతూ "తినబోవు రుచులనుగురించి అంత తొందరెందుకు! అవి ఎలాగా మీ కోసమే. కాని చూడండి! ఈ ఒక్కటి చెప్పండి. ఈ రోజు ఈ గది అందంగా లేదూ..."

"శతకం... సావిత్రీ! అదంతా నీ శ్రద్ధ!"

"ఎలా ఉందంటారు."

"నో రిమార్క్స్!"

"ఊఁ! అయితే చెప్పండి! ఈ రోజు ఈ గదిలో అంత అందంగా ఎటు చూస్తే అగుపడుతూందో!"

జగన్నాథం నవ్వుతూ, "ఒక్క చోటు అంటూ ఏముంది సావిత్రీ, గదిలో ఏ మూల చూచినా, ఏ

(తరువాయి 63 వ పేజీలో)